# పేద, మధ్యతరగతి ప్రజల పర్యాటక కేంద్రం ట్యాంక్ బండ్ దుస్థితి

**హైదరాబాద్ మార్చి 30( సమయం న్యూస్) :** హైదరాబాద్‌లో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రముఖ పర్యాటక కేంద్రం ట్యాంక్ బండ్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై చీకట్లలో మగ్గిపోతోంది. ఆదివారాల్లో వందలాది కుటుంబాలు సందర్శించే ఈ ప్రాంతం చిన్నారుల కేరింతలు, చిరు వ్యాపారుల సందడితో కళకళలాడాల్సి ఉండగా, తగిన సౌకర్యాల లేమితో ఆకర్షణ కోల్పోతోంది. ట్యాంక్ బండ్ పరిధిలో ఉన్న దాదాపు 280 స్ట్రీట్ లైట్లలో 20కి పైగా లైట్లు పనిచేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అరకొర లైటింగ్ కారణంగా సందర్శకులు రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదు. ఒకప్పుడు జంట నగరాల్లో ముఖ్యమైన పిక్నిక్ స్పాట్‌గా వెలుగొందిన ట్యాంక్ బండ్, ప్రస్తుతం ప్రభుత్వ ఆదరణ కోల్పోయినట్లు కనిపిస్తోంది. దాదాపు రూ. 50 కోట్ల వ్యయంతో బ్యూటిఫికేషన్ పనులు చేపట్టినప్పటికీ, వాటి ఫలితం కనిపించకపోవడం విచారకరం. బల్దియా (GHMC), హెచ్‌ఎండిఏ (HMDA) వంటి సంస్థలు ఈ సమస్యపై స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజల సొమ్ముతో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా చూసుకోవడం అధికారుల బాధ్యత. సందర్శకుల భద్రత, సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రజా సేవా దృక్పథానికి అనుగుణంగా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చందన్వెల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు శంకుస్థాపన:

### గ్రామాభివృద్ధికి నాంది



**చేవెళ్ల: మార్చి 30 ( సమయం న్యూస్ ) :** షాబాద్ మండలం చందన్వెల్లి గ్రామంలో దండుబాట నుండి మాత గుడి వరకు డ్రైనేజీ వ్యవస్థకు శ్రీమతి చేవెళ్ల నవనీత స్వామి గారి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి నాంది పలుకుతుందని, గ్రామ ప్రజలకు మంచి సౌకర్యం కలుగుతుందని సర్పంచ్ నవనీత స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీహరి , కొలను కలమ్మ,, బేగరి గీత యాదయ్య, గ్రామస్తులు, వరప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, విట్టు పంతులు, అప్పలి కిష్టయ్య, ప్రవీణ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో గ్రామంలో మురుగునీటి సమస్య తొలగిపోతుందని, గ్రామ వాతావరణం మెరుగుపడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# షాబాద్ ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక:

### బాలికలకు ఆరోగ్య సేవలు



**చేవెళ్ల మార్చి 30 ( సమయం న్యూస్) :** షాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 14 సంవత్సరాలు వున్నా బాలికలకు, క్యాన్సర్, గర్భకోశ వ్యాధులు టీకాలు కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని ఈ కార్యక్రమంలో ద్వారా బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచులు గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, రాజు నాయక్, నాయకులు కాజా మియా, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రఫీక్, కిషోర్, గౌరీ, శేఖర్, అధికారులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రంలో రాగి జావ పంపిణీ...

### యాలాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి...



**యాలాల మండలం, మార్చ్,30(సమయం న్యూస్):** యాలాల మండల కేంద్రంలోని చలివేంద్రంలో కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకర్తంగా వారి కుమారుడు యాలాల మండల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సోమవారం రాగి జావ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యాలాల గ్రామ సర్పంచ్ సి హెచ్. శివయ్య,విశ్వనాథ్ పూర్ గ్రామ సర్పంచ్ శివ కూమర్,ఉప సర్పంచ్ శోభా రాజు రెడ్డి,6వార్డ్ నెంబర్ శేఖర్,10వ,గడ్డం బస్వరాజ్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతీ, బుర్ణపూరి పాపయ్య,దూస చంద్ర శేఖర్, బుర్ణపూరి నర్సిములు,గొల్ల రాములు,గడ్డం సత్యప్పా గౌడ్,మ్యాదరి వేణు, నర్సిరెడ్డి, కెఎన్ఎస్, కార్తీక్, వినోద్, సందీప్, మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**హైదరాబాద్ మార్చి30( సమయం న్యూస్). :** న్యాయవాదులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గతంలో గట్టు వామనరావు దంపతుల హత్య వంటి ఘటనలు జరిగినా సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. న్యాయవాదుల దీర్ఘకాల డిమాండ్ మేరకు “తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్”ను శాసన సభలో ప్రవేశపెట్టామని, ఇది తనకు న్యాయవాదిగా సంతృప్తినిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు.

# యువతే దేశ భవిష్యత్తు -డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి







- కోస్గి సీఐ సైదులు
- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల్లో అవగాహన పెంపు.
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు

**మద్దూరు మున్సిపల్,(మం) మార్చ్,30(సమయం న్యూస్):** 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మద్దూరు టౌన్ పరిధిలోని షా గార్డెన్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కోస్గి సీఐ సైదులు ఆధ్వర్యంలో స్టేట్ ఈగల్ ఫోర్స్ టీమ్, మద్దూరు పోలీసులు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, కుటుంబాలపై పడే ప్రభావం, చట్టపరమైన శిక్షల గురించి పోలీస్ అధికారులు వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కోస్గి సీఐ సైదులు మాట్లాడుతూ...యువత దేశానికి బలమైన ఆధారం అని, వారు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి, డయల్ 100 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఈగల్ ఫోర్స్ సిబ్బంది డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన ప్రసంగాలు చేసి, విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. అలాగే మద్దూరు ఎస్సై డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగలు ఎస్సై వెంకటరమణ, ఎక్సైజ్ ఎస్సై జబ్బర్, ఎంఈఓ బాల కృష్ణయ, ఎంపీడీవో రమణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- బొంతపల్లి 21వ వార్డు కౌన్సిలర్ శ్రీచూర్ణం చక్రపాణి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం
- అన్నారం 5వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి మురళి ఆధ్వర్యంలో కేసీఆర్ కాలనీలో బోరు పనులకు శంకుస్థాపన





**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 30,(సమయం న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్ కలిసి మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి, అన్నారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బొంతపల్లి 21వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ శ్రీచూర్ణం చక్రపాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం అన్నారం 5వ వార్డులోని కేవార్డు కౌన్సిలర్ మేడిపల్లి మురళి ఆధ్వర్యంలో కెసిఆర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రాజశేఖర్, కిషన్, సంజీవ రెడ్డి, కుమార్ గౌడ్, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి నాయకులు హుస్సేన్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, ఆంజనేయులు యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణన పకడ్బందీగా జరగాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అదిలాబాద్ మార్చి30( సమయం న్యూస్) :** దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ‘జనగణన నుండి జన కల్యాణం’ అనే నినాదంతో ఈ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్థానిక టీటీడీసీలో శనివారం ప్రారంభమై సోమవారంతో ముగిసిన ‘సెన్సస్–2027’ ఫీల్డ్ ట్రైనర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో కలెక్టర్ పాల్గొని ట్రైనర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ గణనలో ప్రతి వ్యక్తి వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇళ్ల జాబితా తయారీ, గృహ గణన సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గణన నిర్వహించే సిబ్బందికి ఫీల్డ్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కల్పించాలని అన్నారు. డిజిటల్ విధానంలో నిర్వహించనున్న ఈ ప్రక్రియలో సాంకేతిక అంశాలపై పూర్తి పట్టు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రా, పర్యవేక్షకులు నలంద ప్రియ, మాస్టర్ ట్రైనర్లు కె. శ్రీహరి బాబు, యువరాజ్, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రెస్ మీట్ @ తెలంగాణ భవన్




తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తిచేసుకుని మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టినప్పటికీ, ప్రజల ఆశలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.

గురుకుల పాఠశాలల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు 128 మంది విద్యార్థులు మరణించారని పేర్కొన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, వాటిని “ప్రభుత్వ హత్యలు”గా అభివర్ణించారు. చెన్నూరు గురుకుల పాఠశాలలో శ్రీ విందు అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనను ప్రస్తావిస్తూ, బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తే తమను అడ్డుకున్నారని తెలిపారు. ఈ ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చిన కీలక సంస్కరణల ఫలితమని, వాటి ప్రతిష్టను దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించకుండా ఇతర కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరమన్నారు. గురుకుల సమస్యలపై మంత్రి స్థాయిలో సరైన సమీక్షలు కూడా జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అనేక హామీలను నమ్మి దీజ, రాజ, గా వర్గాలు ఓటేశాయని, కానీ ఇప్పుడు అవన్నీ మోసపోయినట్లు అయిందని అన్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రీ విందు కుటుంబానికి భూమి కేటాయించాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై భూకుంభకోణాల ఆరోపణలు చేస్తూ, వెలుగుమట్ల నుంచి వట్టినాగులపల్లి వరకు భూదందాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తే ప్రభుత్వం దళితుల అంశాన్ని తీసుకువచ్చి దారి మళ్లించే ప్రయత్నం చేసిందని విమర్శించారు. దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ, కేసీఆర్ దళితుల అభివృద్ధికి కృషి చేసిన నాయకుడని కొనియాడారు. హైదరాబాద్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నిర్మాణాన్ని ప్రస్తావిస్తూ, అది కేసీఆర్ దళితులపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ మాత్రం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ముగ్గురు దళిత మంత్రుల పనితీరుపై కూడా విమర్శలు గుప్పిస్తూ, వారికి బాధ్యతాయుతమైన పరిపాలన కనిపించడంలేదన్నారు. తాను దళిత నాయకుడిగా అన్యాయంగా జైలుకు పంపించబడ్డానని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు.

